

లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్‌లో విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఇంటర్ జిల్లా నోడల్ అధికారి శేఖ్‌సలామ్

మద్యం దుకాణాలకు 1,449 దరఖాస్తులు

- నేటితో ముగియనున్న దరఖాస్తుల ప్రక్రియ

కామారెడ్డి టౌన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 49 మద్యం దుకాణాలకు బుధవారం వరకు 1,449 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంత్ రావు తెలిపారు. కామారెడ్డి పోలీసుస్టేషన్ పరిధిలోని 15 మద్యం దుకాణాలకు 450, దోమకొండ స్టేషన్ పరిధిలో 8 దుకాణాలకు 307, ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో 7 దుకాణాలకు 226, బాన్సువాడ స్టేషన్ పరిధిలో 9 దుకాణాలకు 245, బిచ్కుంద స్టేషన్ పరిధిలో 10 దుకాణాలకు గాను 221 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గురువారం సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకునే వీలుందని దరఖాస్తుదారులు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

శరభేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

కామారెడ్డి రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్సన్నపల్లి గ్రామంలో శ్రీ శరభేశ్వర స్వామి శివాలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు. బుధవారం పూజరులు విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో గోపూజ, శాంతి పఠనం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, రక్షాబంధనం, పంచగవ్యవిధి, మాతృకారాధన, దేవనాందీ, ఋతిగ్వరణం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, నవగ్రహారాధం, యోగినీ స్థాపనం, వాస్తు క్షేత్రపాలక, లింగతోభద్ర మండప స్థాపన పూజలు నిర్వహించారు.

ఆర్టీఏ చెక్‌పోస్టుల.. ఎత్తివేత

- తక్షణమే అమలు చేయాలంటూ జిల్లా ఆర్టీఏకు ఆదేశాలు
- జిల్లాలో సలాబాత్‌పూర్, జంగంపల్లి ఆర్టీఏ చెక్‌పోస్టుల మూసివేత
- ఆన్‌లైన్‌లో సేవలు అందించనున్న ఆర్టీఏ
- అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిన చెక్‌పోస్టులు
- పలుమార్లు ఏసీబీ తనిఖీలు
- మూసివేతకు అక్రమ వసూళ్లే కారణమంటున్న అధికార వర్గాలు



జంగంపల్లి ఆర్టీఏ చెక్ పాయింట్ వద్ద బోర్డును తొలగిస్తున్న సిబ్బంది

కామారెడ్డి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆర్టీఏ చెక్‌పోస్టులను మూసివేయాలంటూ రాష్ట్ర రవాణా శాఖ తాజా కీలక నిర్ణయం తీసుకుంది. చెక్‌పోస్టుల మూసివేత బుధవారం నుంచి అమలులోకి తీసుకురావాలని ఆయా జిల్లాల ఆర్టీఏ అధికారులు ఆ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లాలో రెండు ఆర్టీఏ చెక్ పోస్టులను సంబంధిత శాఖాధికారులు మూసి వేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణా శాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేట్ సిబ్బంది పెట్టుకొని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఏసీబీ దాడుల్లో తేలింది. చెక్‌పోస్టుల మూసివేతకు అక్రమ వసూళ్లు కాగా ఇకపై సేవలను ఆన్‌లైన్‌లో అందించేందుకు ఆ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా జీఎస్టీ అమలులోకి వచ్చాక దాదాపు చెక్‌పోస్టుల అవసరం తగ్గింది. ఇది వరకే కేంద్రం జీఎస్టీ వచ్చాక వాణిజ్య పన్నుల శాఖ చెక్‌పోస్టులను ఎత్తివేశారు. ఈ సారి ఆర్టీఏ చెక్‌పోస్టులు కూడా రద్దు కానున్నాయి.



తాళం వేసిన జంగంపల్లి ఆర్టీఏ చెక్ పాయింట్

జిల్లాలో రెండు ఆర్టీఏ చెక్‌పోస్టులు

జిల్లాలోని భిక్కనూరు మండలం జంగంపల్లి 44వ జాతీయ రహదారి ఆర్టీఏ చెక్ పాయింట్, మద్నూర్ మండలంలోని సలాబాత్ పూర్ వద్ద అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు గత కొన్ని ఏళ్ల నుంచి కొనసాగుతున్నాయి. ఈ రెండు చెక్‌పోస్టులు ప్రతీరోజు వందలాది వాహనాలు వస్తూపోతుంటాయి. సలాబాత్‌పూర్ ఆర్టీఏ చెక్‌పోస్టు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు కావడంతో మహారాష్ట్ర, పునే నుంచి భారీ వాహనాలు, సరుకుల వాహనాలు వస్తూ పోతుంటాయి. చెక్‌పోస్టుల వద్ద లారీ లోడ్, పర్మిట్ విషయంలో ఆర్టీఏ సిబ్బంది వాహనాన్ని ఆపి తనిఖీ చేయాల్సి ఉంటుంది. రవాణ శాఖ నిబంధనల ప్రకారం ఒక్క రాష్ట్రంలో పర్మిట్ పొందిన లారీ ఇతర రాష్ట్రాల్లో లోడింగ్, అన్‌లోడింగ్ చేయొద్దు. అంతే నేషనల్ పర్మిట్ పొందిన లారీ రెండు రాష్ట్రాల మధ్య కాకుండా ఒకే రాష్ట్రంలో లోడింగ్ తీసుకొని అదే రాష్ట్రంలో అన్‌లోడ్ చేయడం నిబంధనలకు విరుద్ధం. ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేసినప్పుడు ఇలాంటి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే లారీలకు భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తారు. అలాగే సామర్థ్యానికి మించి లోడ్ వేస్తే ఫైన్ వేస్తారు. కానీ చెక్‌పోస్టుల వద్ద ఇవేవి జరగకుండా అక్రమ వసూళ్లు ఎక్కువగా అయినట్లు ఆరోపణలు ఉన్నాయి.

మూసివేతకు అక్రమ వసూళ్లే కారణం

ఆర్టీఏ చెక్‌పోస్టుల మూసివేతకు ప్రధాన కారణం అక్రమ వసూళ్లే కారణమని తెలుస్తోంది. చెక్‌పోస్టుల వద్ద ఆర్టీఏ అధికారులు, సిబ్బంది ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకొని నిబంధనలకు (మిగతా 8వ పేజీలో)



సలాబాత్‌పూర్ చెక్‌పోస్టును మూసివేసిన దృశ్యం

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యాబోధన

- ఇంటర్ నోడల్ అధికారి సలాం

లింగంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యాబోధన జరుగుతుందని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి శేఖ్ సలామ్ అన్నారు. లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులకు ప్రైవేట్ దీటుగా విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా బోధన ఉంటుందన్నారు.

కామారెడ్డి మీదుగా ఢిల్లీకి ప్రత్యేక రైలు

కామారెడ్డి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మీదుగా మొట్టమొదటిసారిగా ఢిల్లీకి ప్రత్యేక రైలు నడవనున్నట్లు దక్షిణ మధ్య రైల్వేజోన్ అధికారులు బుధవారం తెలిపారు. ఈమేరకు ఎస్‌సీఆర్ చీఫ్ పబ్లిక్ ఆఫీసర్ ఏ శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరి కామారెడ్డి మీదుగా ఢిల్లీకి వారానికి ఒకసారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు నడపనున్నట్లు తెలిపారు. ఈ రైలు రెండు ట్రిప్పులు ఎగువకు, రెండు ట్రిప్పులు దిగువ మార్గంలో నడవనున్నట్లు ఉన్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఇంటి నిర్మాణాలను జీపీల వారీగా అధికారులు గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం కల్పిస్తున్న గృహాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతీ లబ్ధిదారుడు సొంత గృహం కలగడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. ఎక్కడైన సాంకేతిక లేదా పరిపాలన ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఇళ్ల నిర్మాణంలో ఉన్న అడ్డంకులను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.



తాడ్వాయిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్


లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి

తాడ్వాయి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం మండలంలోని నందివాడ (మిగతా 8వ పేజీలో)

కొనుగోలు కేంద్రాల్లో సమస్యలకు సత్వర పరిష్కారం

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి

బాన్సువాడ టౌన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) :ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. తేమ యంత్రాలను , ప్యాడీ క్లీనర్లను సరఫరా చేస్తామని తెలిపారు. ధాన్యం ఆరబెట్టేందుకు డ్రైయర్లు చాలా చిన్నగా ఉన్నాయని, పెద్ద డ్రైయర్లను సరఫరా చేయాలని రైతులు ఆమెను కోరారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి త్వరలోనే పెద్ద డ్రైయర్లను ఏర్పాటు చేస్తామని ఆమె రైతులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఆర్డీవో సురేందర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి మోహన్‌రెడ్డి, కో ఆపరేటివ్ అధికారి రామ్మోహన్, సివిల్ సప్లయ్ అధికారి శ్రీకాంత్, బాన్సువాడ పీఏసీఎస్ ఛైర్మెన్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్, సొసైటీ కార్యదర్శులు, రైతులు తదితరులున్నారు.



బాన్సువాడ మార్కెట్ కమిటీలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న లక్ష్మి

కొనుగోళ్ల ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలి

బీర్కూర్: రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని రాష్ట్ర గిడ్డంగుల ఎండీ కొర్ర లక్ష్మీ అన్నారు. బుధవారం ఆమె వివిధ శాఖల అధికారులతో కలిసి బీర్కూర్‌కు విచ్చేశారు. నేరుగా తెలంగాణ తిరుమల దేవస్థానానికి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం తిమ్మాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన (మిగతా 8వ పేజీలో)



చుక్కాపూర్ ఆలయంలో నారసింహ హోమం

మాచారెడ్డి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా సుదర్శన నారసింహ హోమాన్ని ఆలయ అర్చకులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మేరకు స్వా మివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఈవో ప్రభురాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ముందుంటా

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

భిక్కనూరు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి నియోజకవర్గంలో తాను అధికారంలో ఉన్నా లేకున్నా ఆలయాల అభివృద్ధికి తానెప్పుడూ ముందుంటానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. బుధవారం భిక్కనూరు దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ పునఃనిర్మాణ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో శ్రీ సిద్ధరామేశ్వర ఆలయం, మాచారెడ్డి చుక్కాపూర్, రామారెడ్డి కాలభైరవ స్వామి, బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాలతో పాటుగా కామారెడ్డి నియోజకవర్గంలోని చాలా ఆలయాల అభివృద్ధికి కృషి చేశానన్నారు. ఆ సిద్ధరామేశ్వర స్వామి మహిమ గల దేవుడని,



కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్న దృశ్యం

ఈ ఆలయానికి మన రాష్ట్రంతో పాటుగా కర్ణాటక, మహారాష్ట్రలో చాలా భక్తులు ఉన్నారని అన్నారు. ఈ స్వామి వారిని దర్శించుకుంటే మనసు ప్రశాంతగా ఉంటుందని అన్నారు. స్వామివారి కృపతోనే ఆలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులకు ఈ అవకాశం వచ్చిందని దీనిని సద్వినియోగం చేసుకుని నిక్కచ్చిగా భక్తులను, దాతలను కలుపుకుని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ ఆలయం అభివృద్ధికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానని, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దృష్టికి తీసు కెళ్లి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధులు : ఎంపీ

సిద్ధరామేశ్వర ఆలయ అభివృద్ధికి నా పూర్తి సహకారం ఉంటుందని, (మిగతా 8వ పేజీలో)

ఆదుకునే పథకం.. అందనంత దూరం

- ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకంతో భరోసా
- యజమాని మరణిస్తే రూ.20వేలు
- మీసేవ ద్వారా దరఖాస్తులు
- అవగాహన లేక నామమాత్రంగా అర్జీలు
- అధికారులు అవగాహన కల్పించాలి

7

హత్య కేసు నిందితుల రిమాండ్

- ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి టౌన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నస్రూల్లాబాద్, గాంధారిలో హత్య కేసుల్లో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. బుధవారం కామారెడ్డి ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 16న గాంధారి మండలంలోని చద్మల్‌రోడ్డులో తూర్పు రాజు, అకుల లక్ష్మణ్‌ల వ్యవసాయ భూమి వద్ద గుర్తు తెలియని వ్యక్తిని చంపి దహనం చేశారని గాంధారి గ్రామ కార్యదర్శి నాగరాజు ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఎల్లారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి విచారణ సాగిస్తున్న సమయంలో స్థానికంగా ఉండే బసి గంగాసింగ్ అనే యువకుడు ఇచ్చిన క్లూ ఆధారంగా హత్యకేసును చేధించామని తెలిపారు. మేడ్చల్‌కు చెందిన నరేష్‌ను ఆంజనేయులు, నవనీతలు హత్య చేశారని గుర్తించి అరెస్ట్ చేసి విచారణ చేపట్టగా వివరాలు వెల్లడించారని తెలిపారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం భవానీనగర్‌కు చెందిన నరేష్‌కు 2012లో తన మరదలైన ఇరడిగంట్ల నవనీతతో



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

వివాహం జరుగగా ఇద్దరు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కూలి పనుల నిమిత్తం మేడ్చల్ మండలం నాగారానికి చెందిన ఆంజనేయులు వద్ద కూలీ పనులకు వెళ్లారు. ఈ క్రమంలో ఆంజనేయులు, నవనీత మధ్య వివాహేతర సంబంధం ఏర్పడి శారీరక సంబంధానికి దారి తీసిందని తెలిపారు. వీరి సంబంధంపై నరేష్‌కు అనుమానం రావడంతో నవనీతను ఇబ్బందులకు గురి చేశాడు. దీంతో నరేష్‌ను హత్యచేస్తే అడ్డుతొలగిపోతుందని భావించి నవనీత, ఆంజనేయులు ఇద్దరు పథకం వేశారు. దీంతో ఈనెల 15న పెద్దగుట్టకు నవనీత, (మిగతా 8వ పేజీలో)

జమకాని గ్యాస్ సబ్సిడీ

- ఖాతాలో జమ కాని రాయితీ
- మహాలక్ష్మి లబ్ధిదారుల ఆందోళన
- బ్యాంకులు, గ్యాస్ ఏజెన్సీల చుట్టూ ప్రదక్షిణలు

ఎల్లారెడ్డి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించిన రూ.500కే గ్యాస్ సబ్సిడీ పథకం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సదుపాయం కల్పించిన ప్రభుత్వం మహిళలకు మరింత ఊరట కల్పించేందుకు మహాలక్ష్మి పథకం పేరుతో రూ.500కే గ్యాస్ పథకం తీసుకొచ్చింది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పాటు గ్యాస్ బండ ధర సామాన్యుడికి భారంగా మారింది. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500కి గ్యాస్ సిలిండర్ పథకం ప్రజలకు మరింత ఊరటనిచ్చింది. ఇందుకు ఎంపీ ఎన్నికల ముందు ప్రభుత్వం కొంత మంది లబ్ధిదారులకు సబ్సిడీ నేరుగా జమ చేసింది. ఆ తరువాత అప్పుడు ఎంపీ ఎన్నికల కోడ్ ఉండడం వల్ల పథకం అమలు ఆగిపోయింది. తర్వాత నుంచి గ్యాస్ సిలిండర్ తీసుకున్న వారికి సబ్సిడీ రావడం లేదని వాపోతున్నారు. దాదాపు ఏడాదిన్నర పాటు గ్యాస్ సబ్సిడీ పథకం నిధులు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో అందరికీ గ్యాస్ సబ్సిడీ అందడం లేదని వాపోతున్నారు.

సబ్సిడీ కోసం ఎదురు చూస్తున్న వినియోగదారులు

కామారెడ్డి జిల్లాలో గ్యాస్ పథకం కింద హెచ్‌పీ, ఇండియన్, భారత్ తదితర గ్యాస్ కంపెనీలకు చెందిన ఏజెన్సీలు వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల 35 వేల 140 కనెక్షన్లు ఉన్నాయి. సబ్సిడీ కింద ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లించాల్సిన సబ్సిడీ డబ్బులను ఎన్నిక ముందు వచ్చిన డబ్బులు తప్ప ఎన్నికల అనంతరం ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఈ పథకం సబ్సిడీ రాక గ్యాస్ వినియోగదారులు లబోదిబోమంటున్నారు. మూడు లక్షలపై బడి లబ్ధిదారులు సబ్సిడీ కోసం ఎదురు చూస్తున్నారు.

జిల్లాలో 3,35,140 గ్యాస్ కనెక్షన్‌లు

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ డివిజన్ కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో కూడా వివిధ గ్యాస్ ఏజెన్సీలు హెచ్‌పీ, (మిగతా 8వ పేజీలో)



క్రైం సమాచారం

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య


మృతిచెందిన కమిలి

తాడ్వాయి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సోమారం తండాలో బుధవారం ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఉదయం ఎవరులేని సమయంలో తండాకు చెందిన భూక్యా కమిలి (32) ఉరివేసుకుంది. ఈ విషయాన్ని గమనించిన మృతురాలి తమ్ముడు ఆమెను కిందికి దించాడు. వెంటనే చికిత్స కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కమిలి మృతి చెందారు.

ఉరేసుకొని మహిళ..

కామారెడ్డి రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గర్గుల్ గ్రామానికి చెందిన ఎస్‌కే. ఫాతిమా బీ (45) సబ్ స్టేషన్ ఎదురుగా గల చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం కుటుంబ కలహాలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబీకులు, బంధు వులు చుట్టుపక్కల వెతికిన అచూకీ లభించలేదు. బుధవారం అటు వైపుగా వెళ్లిన గ్రామస్థులు ఫాతిమాబీ చెట్టుకు ఉరేసుకొని ఉండడాన్ని గ మనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.

వ్యక్తి ఆత్మహత్య

డొంకేశ్వర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉరివేసుకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం డొంకేశ్వర్ మండలంలోని ఓ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం. నూత్‌పల్లి గ్రామానికి చెందిన పాశం నరేష్ 33 సంవత్సరాలు సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య కుమారుడు మృతుడికి దూరంగా ఉండటంతో జీవితం పై విరక్తి చెంది ఈ చర్యకు పాల్పడ్డాడని మృతుడి సోదరుడు పాశం ప్రదీప్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

రైలులో గుర్తు తెలియని వ్యక్తి మృతి



సుభాష్‌నగర్, అక్టోబర్ 22(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ నుంచి కాచిగూడ వెళ్తున్న రైల్లో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి(52) మృతి చెందినట్లు రైల్వే ఎస్సై లింబాద్రి తెలిపారు. మృతుని వద్ద తిరుమల బాలాజీ కల్యాణోత్సవం సంచి, గోధుమ కలర్ షర్టు, లుంగి ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో మార్చురీ గదిలో ఉందని తెలిపారు. ఎవరికైనా వివరాలు తెలిసినచో రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ లింబాద్రి 87126 58614 నంబర్‌ను సంప్రదించాలని కోరారు

కుక్కను తప్పించబోయి ట్రాక్టర్ బోల్తా

● డ్రైవర్ మృతి

బోధన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ధాన్యంతో వెళ్తున్న ట్రాక్టర్ రోడ్డుకు అడ్డంగా వచ్చిన కుక్కను తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మశ్చేందర్ రెడ్డితెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బోధన్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్(37) డ్రైవర్‌గా పనిచేస్తున్నారన్నారు. బుధవారం నూర్పిడి చేసిన ధాన్యాన్ని ట్రాక్టర్‌పొలం నుంచి కల్లం వద్దకు తీసుకెళ్తున్న క్రమంలో కుక్క ట్రాక్టర్‌కు అడ్డంగా రావడంతో లక్ష్మణ్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ట్రాక్టర్ బోల్తా పడిందన్నారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన లక్ష్మణ్‌ను చికిత్సను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఇసుక డంపులు సీజ్


ఇసుక డంపులను చేస్తున్న తహసీల్దార్, ఎస్సై

భీమ్‌గల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలో అక్రమంగా నిల్వచేసి న ఇసుక డంపులను తహసీల్దార్ షబ్బీర్, ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. ఈ ఇసుక డంపులకు గురువారం ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో వేలంపాట నిర్వహిచనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బీర్కూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం కిస్తాపూర్ గ్రామంలో ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. బీర్కూర్ మండలం చించొల్లి గ్రామానికి చెందిన ఒక. వ్యక్తి గ్రామ సమీపంలోని మంజీరా నది నుంచి ఒక ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కిస్తాపూర్‌లో ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్ లపై కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

నిందితుడి రిమాండ్

బీర్కూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇస్లావత్ సంతోష్‌ను బుధవారం బాన్సువాడ కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. తిమ్మాపూర్‌లో ఈ నెల 16న అదనపు కట్నం వేధింపులు తాళలేక నాగమణి అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నాగమణి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు భర్త సంతోష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం పోలీసులు సంతోష్‌ను బాన్సువాడ కోర్టులో హాజరు పరిచి, అక్కడి నుంచి నిజామాబాద్ లోని జైలుకు తరలించారు.

డ్రంకన్ డ్రైవ్ కేసులో జైలు

కోటగిరి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన చంద్రకాంత్ అనే నిందితుడికి బోధన్ కోర్టు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. దెగ్లూర్ తాలూకాలోని తవాల్‌గావ్ గ్రామానికి చెందిన చంద్రకాంత్ డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడగా బుధవారం కోర్టులో హాజరుపర్చామన్నారు.

ప్రమోద్ కుటుంబానికి పరామర్శ

నిజామాబాద్ కల్చరల్, అక్టోబర్ 22 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఇటీవల మృతి చెందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని విశ్వహిందు పరిషత్ జిల్లాశాఖ నాయకులు పరామర్శించారు. బుధవారం ప్రమోద్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. విశ్వహిందు పరిషత్ విభాగ్ కార్యదర్శి కృష్ణ, జిల్లా అధ్యక్షుడు దినేష్ టాకూర్, కార్యదర్శి దయానంద్, కోశాధికారి శేఖర్, సహాయ కార్యదర్శి రమేష్, రాంప్రసాద్, చటర్జి, శివచరణ్, నికేష్, భజరంగ్‌దళ్ నగర సంయోజక్ అఖిల్, అఖిలేష్, తదితరులు ఉన్నారు.

యంగ్ ఫిల్మ్ మేకర్ చాలెంజ్‌కు పల్లెటూరు పాట ఎంపిక

ఆర్మూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్‌కు చెందిన కిషోర్ కుమార్ రెడ్డి రచించిన పల్లెటూరు వీడియో పాట బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్ చాలెంజ్‌కు ఎంపికైంది. ఈ పాట వీడియో చిత్రీకరణ, సంగీతం ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించడం విశేషమని నిర్మాత సునీషారెడ్డి తెలిపారు. త్వరలో జరుగనున్న బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్‌లో తమ పాట బహుమతి పొందుతుందని ఆశిస్తున్నామని వారు తెలిపారు. ఇటీవల పుణెలో జరిగిన ముంబా అంతర్జాతీయ చిత్రోత్సవంలో తాము రూపొందించిన జాబిలమ్మ జాణ అనే వీడియో సాంగ్ ప్రదర్శించాలని వారు తెలిపారు.

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

» ఏపీఎం మోహన్


సాటాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం మోహన్


కిసాన్‌నగర్ మార్కెట్ యార్డులో..


సావెల్‌లో ప్రారంభిస్తున్న వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్

రెంజల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లాభాలు ఆర్జించాలని ఏపీఎం మోహన్ అన్నారు. బుధవారం మండలంలోని సాటాపూర్ గ్రామంలో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావీదోద్దీన్, యూత్ కాంగ్రెస్ బోధన్ అసెంబ్లీ అధ్యక్షుడు కార్తీక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గైని కిరణ్, లచ్చావర్ నితిన్, ఎంఎల్ రాజు, ఇందిరా రెడ్డి, సీసీలు శివకుమార్ ఉన్నారు.

మెండోర: మండలంలోని సావెల్ గ్రామంలో సావెల్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ ప్రత్యేక అధికారి బారి, ఆర్ఐ వేణుగోపాల్ చారి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి రవి, సొసైటీ సెక్రటరీ సురేందర్ , నెల్ల లింగన్న, సామ, నరేష్, బద్దం అశోక్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కిసాన్‌నగర్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేం ద్రాన్ని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి మండల వ్యవసాయాధికారితో కలిసి ప్రారంభించారు. ముప్కాల్ మండలంలోని వేంపల్లి సొసైటీ పరిధిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద రవి, రైతులు సాగర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ధనుష్ యాదవ్, సొసైటీ సెక్రటరీ అశోక్, మహేష్ యాదవ్, జక్కుల గంగాధర్, నరేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య, తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దివ్య, సొసైటీ సీఈఓ రవి పాల్గొన్నారు.

ఆర్మూర్: మండలంలోని గోవింద్‌పేట్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం వరి, మొక్కజొన్న కొనుగోలు కేం ద్రాలను సొసైటీ చైర్మన్ బంట మహిపాల్ ప్రారంభించారు. కార్యక్రమం లో డైరెక్టర్లు నల్లూరి రమేష్, వంశీ, కాశీరెడ్డి శ్రావణ్, రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్, విడిసి సభ్యులు అంతిరెడ్డి గంగాధర్ పాల్గొన్నారు.

మోర్తాడ్: రైతులు మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని మండల వ్యవసాయాధికారి హరీష్‌కుమార్ కోరారు. బుధవారం మండలంలోని శెట్‌పల్లి గ్రామం లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ లక్మ రంజిత్, అడ్వాల మనోజ్, ఆనంద్, శ్యామ్‌గౌడ్, సొసైటీ సిబ్బంది నారాయణ గౌడ్, రఘు పాల్గొన్నారు.

ఏర్గట్ల: ప్రభుత్వం నిర్ధేశించిన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు తాళ్లరాంపూర్ సొసైటీల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బుచ్చన్న, డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరెడ్డి పాల్గొన్నారు

నవీపేట: మండలంలోని యంచలో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సంఘం అధ్యక్షురాలు గుమ్ముల సరిత మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

ఆర్మూర్: అమ్దాపూర్ గ్రామంలో పిప్రి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సొసైటీ చైర్మన్ హేమంత్‌రెడ్డి ప్రారంభించారు.

మోపాల్: నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ తండాలో మాజీ సొసైటీ చైర్మన్ స్వామి, సీఈవో రాములు బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

సిరికొండ: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధ్యక్షుడు చెల్లెం గంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సాయిరి నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి,బండారి నరేష్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు సంతోష్, గంగారాం, కిష్టయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

సేకరణ వివరాలను పక్కాగా నమోదు చేయాలి: పీడీ సాయాగౌడ్

రెంజల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను రిజిష్టర్‌లలో పక్కాగా నమోదు చేయాలని పీడీ సాయాగౌడ్ సూచించారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

ధాన్యం కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించండి

● జిల్లా ప్రత్యేక అధికారి లక్ష్మి

ఎడపల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి లక్ష్మి అన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో కలిసి బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో ఐకేపీ సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిణి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారిణి లక్ష్మి సందర్శించారు. కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటివరకు


ఎడపల్లిలో ధాన్యం తూకాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేక అధికారి లక్ష్మి, జిల్లా కలెక్టర్

సేకరించిన ధాన్యం నిల్వల వివరాలతో కూడిన రికార్డులను తనిఖీ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యం సేకరణ కోసం జిల్లాలో ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేశారని, రాష్ట్రంలోనే మొట్ట మొదటగా జిల్లాలో రైతులకు బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ ఎంట్రీలను చేస్తుండడం పట్ల కలెక్టర్‌ను అభినందించారు. అనంతరం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి జిల్లాలో కొనుగోలు కేంద్రాల తీరు తెన్నుల గురించి ప్రత్యేక అధికారికి వివరించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే నిజామాబాద్ జిల్లాలో ముందస్తుగానే ధాన్యం దిగుబడులు వస్తాయని తెలిపారు. వీరి వెంట డీఆర్డీవో సాయగౌడ్, డీఎస్‌వో అర వింద్ రెడ్డి, డీసీవో శ్రీనివాస్ రావు, మార్కెటింగ్ శాఖ ఏడీ గంగవ్వ, ఎడపల్లి తహసీల్దార్ దత్తాద్రి, సహకార సంఘం అధ్యక్షుడు మల్కా రెడ్డి తదితరులున్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం


రామడుగులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు చెల్లెం గంగారెడ్డి


రెంజల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న పీడీ సాయాగౌడ్

బార్ అధ్యక్ష్యుడికి సన్మానం



బార్ అధ్యక్షుడు సాయారెడ్డిని సన్మానించిన న్యాయవాదులు

నిజామాబాద్ లీగల్, అక్టోభర్ 22 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిళ్ల సాయారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయిన సందర్భంగా బుధవారం న్యాయవాదులు సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమమే ధ్యేయంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మాణిక్ రాజు ఉపాధ్యక్షుడు రెంజర్ల సురేష్ బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఝాన్సి సీనియర్, జునియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

హార్వెస్టర్ యజమానులకు అవగాహన

ఆర్మూర్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని రైతు వేదికలో బుధవారం వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో హార్వెస్టర్ యజమానులకు, డ్రైవర్లకు వరి కోతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి హరికృష్ణ మాట్లాడుతూ రైతులు వరిపంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోత ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఏపీఎం భూమేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి

కోటగిరి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రైవేటు విద్యార్థులతో పోటీ పడేలా ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని ఎంఈవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం బోధన్ డివిజన్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన గణిత, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు ఈ బుక్ అన్ డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీనింగ్ ట్రైనింగ్ ప్రతీఒక్క ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు ఎం. సాయిలు, ప్రవీణ్, అరుణ్, రవి, జ్యోత్స్న, నేహ, వంశీ పాల్గొన్నారు.

కార్తీకమాస పూజలు ప్రారంభం

నిజామాబాద్ కల్చరల్, అక్టోబర్ 22 (ఆంధ్రజ్యోతి): శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బుధవారం ఆలయాల్లో ఘనంగా పూజలు ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని నీల కంఠేశ్వర ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ధ్వజస్థంభం వద్ద అర్చకులు మకరంద్ శాఖాయ్ ఆకాశ దీపానికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి శ్రీరాం రవీంధర్ గుప్త తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శంభులింగేశ్వర ఆలయం, జెండా మందిర్, నర్సింగ్‌పల్లి తదితర ఆలయాల్లో సాయంత్రం ఆకాశ దీపాన్ని వెలిగించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

భీమ్‌గల్ రూరల్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లికొండ, బచాన్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ఎంఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో ఉపాధ్యాయుల హాజరుపట్టికను పరిశీలించి, సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు ఉన్నారు.


ఎరువులు విక్రయించిన అధికారులు

జక్రాన్‌పల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తయారు చేసిన వర్మి కంపోస్ట్ ఎరువులను రైతులకు అధికారులు విక్రయించారు. బుధవారం అర్గుల్‌లో కంపోస్టు షెడ్డులో తయారు చేసిన కంపోస్టు ఎరువులను అధికారులు విక్రయించగా రైతులు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి దేవిక మాట్లాడుతూ కాంపోస్టు ఎరువులతో నేలసారం పెరుగుతుందన్నారు. కంపోస్టు ఎరువులను రైతులు వినియోగించడం ద్వారా సేంద్రీయ విధానంలో నేలసారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోర్త పద్మ రాజేందర్, మాజీ ఎంపీటీసీ అనిత చిన్నారెడ్డి, వ్యవసాయాధికారిణి దేవిక పాల్గొన్నారు.

మొక్కజొన్న 25 క్వింటాళ్లు అనుమతించాలి

ఏర్గట్ల, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన మొక్కజొన్నను ఎకరానికి 18 క్వింటాళ్లు సేకరించాలనే నిబంధన సవరించి ఎకరానికి 25 క్వింటాళ్ళు వరకు ప్రభుత్వం ద్వారా అనుమతికి సిఫారసు చేయాలని బుధవారం మండలంలోని రైతులు మండల వ్యవసాయాధికారి వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, పన్నాల నర్సారెడ్డి, బద్ధం లింగారెడ్డి, దండెవోయిన సాయికుమార్, కాటిపల్లి సాగర్ పాల్గొన్నారు.

ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు


బస్వాపూర్‌లో కొమురం భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ముప్కాల్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఆదివాసిబూల ఆరాధ్య దైవమైన కొమురం భీం జయంతి వేడుకలను నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముప్కాల్ కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బాల్కొండ మండల కేంద్రంతో పాటు బస్వపూర్ గ్రామంలో కొమురం భీం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వంశీ, శ్రావణ్, విజయ్, సతీ ష్, నర్సయ్య, గంగాధర్, శేఖర్ పాల్గొన్నారు.

డొంకేశ్వర్: చరిత్ర మరువలేని పోరాట యోధుడు కొమరం భీం అని నాయకపోడు మండల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. డొంకేశ్వర్ మండలంలోని జీజీ నడ్కుడ గ్రామంలో కొమురం భీం జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నిజాం పాలకులు రజాకారులపై భీం పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, గంగాధర్, సాయి కుమార్, రాహుల్ మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మోరాలో

మోర్తాడ్: మండలంలోని ధర్మోరా గ్రామంలో ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో కొమురం భీం జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మోర్తాడ్ మండల ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంబోతుల సాయన్న కొమురం భీం చిత్రపటాని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లూరి రాజారాం, గంగాధర్, తరుణ్, మామిడిరాజు పాల్గొన్నారు.

అమరులైన పోలీసులకు నివాళి

ఆర్మూర్ టౌన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పోలీస్ పరిధిలో అమరులైన పోలీస్ కుటుంబాలను ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం పరామర్శించి అమరులైన పోలీస్‌ల చిత్ర పటాలకు నివాళులు అర్పించారు. ఆర్మూర్ పీఎస్ పరిధిలో విధి నిర్వహణలో అమరులైన ఆలూర్ మండలానికి చెందిన బొప్పెన గణేష్, మహాలక్ష్మీ కాలనీకి చెందిన బోయన సోమరాజు కుటుంబాలను ఏసీపీ పరామర్శించి ఎల్లప్పుడు అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఆయన వెంట ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, కానిస్టేబుల్‌లు ఉన్నారు.

జోనల్ వాలీబాల్ క్రీడలకు ఎంపిక

సిరికొండ, అక్టోబర్ 22 (ఆంధ్రజ్యోతి): జోనల్ స్థాయిలో జరిగిన ఎంపిక పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ముగ్గురు క్రీడకారులు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి తెలిపారు. జోనల్ స్థాయి ఎంపిక పోటీలు బుధవారం సిరికొండలో జరిగాయి. జిల్లా స్థాయిలో జరిగే అండర్ - 14 వాలీబాల్ పోటీలకు జోనల్ జట్టుకు మోడల్ స్కూల్‌కు చెందిన గోవింద్ బాలుర జట్టుకు, బాలికల జట్టుకు ఎస్.అక్షర, శ్రీనిత బాలికల జట్టుకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు, పీడీ కిషన్, ఉపాధ్యాయులు అభినందించారు.

పైపులైను మరమ్మతులు ప్రారంభించండి

సిరికొండ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కొండూర్ వద్ద కప్పలవాగులో కొట్టుక పోయిన పైపులైను స్థానంలో నూతన పైపులు వేసి మండల ప్రజలకు తాగునీటిని అందించాలని మిషన్ భగీరథ ఎస్ఈ రాజేందర్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మండలంలోని కొండూర్ వద్ద కప్పల వాగులో పైపులు ఎలా వేయాలి, ప్రజలకు తీగునీటిని అందించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్వయంగా ఎస్సీ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఈఈ నరేష్ బాబు, ఏఈ శివ తదితరులు ఉన్నారు. ఆగస్టు 28న కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరద ప్రవాహానికి మిషన్ భగీరథ పైపులు కొట్టుకపోయిన విషయం విదితమే. సుమారు రెండు నెలల నుండి మండల ప్రజలకు మిషన్ భగీరథ నీటి సరాఫరా నిలిచిపోయింది.

చెరువు కట్ట రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

నవీపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దర్యాపూర్ చెరువు కట్టపై ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ బుధవారం పలువురు గ్రామస్థులు తహసీల్దార్ వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. దర్యాపూర్ రైల్వే గేట్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో అవతలి వైపు ఉన్న పంట పొలాలకు రైతులు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒక పక్కన రైల్వే డబ్లింగ్ పనులు కొనసాగుతుండగా మరో పక్కన రైల్వే అండర్ బ్రిడ్జి పనులు కొనసాగుతుండడంతో పనులకు సంబంధించిన వాహనాలు చెరువు కట్ట రోడ్డుపై నుండి వెళ్లడంతో అది పూర్తిగా గుంతలమయంగా మారిందని వారు పేర్కొన్నారు. వెంటనే సంబంధిత రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని వారు తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తెడ్డు పోశెట్టి, సూరిబాబు, జగన్, దేవరాజ్, పోతన్న, నర్సయ్య, తదితరులున్నారు.

రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలి

నవీపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న పంటలకు పంట నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పొరుగు ఉన్న మహరాష్ట్రలో రైతులకు తగిన పరిహారం చెల్లించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో సైతం అదే విధంగా రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు కోరారు. రైతులకు క్వింటా వరి ధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్, గంగాధర్, ఒడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

అమరుల కుటుంబీలకు సీపీ పరామర్శ



నివాళులు అర్పిస్తున్న సీపీ సాయిచైతన్య

సుభాష్‌నగర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులను బుధవారం సీపీ సాయిచైతన్య పరామర్శించారు. అమరుల ఫొటోలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబీకులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అందిన సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. అమరుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. అదనపు డీసీపీ బసవ రెడ్డి, ఏసీపీ రాజా వెంకటరెడ్డి, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో ఆరిఫ్, అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా ఉన్నారు.

ప్రాక్టికల్స్‌కు సిద్ధం చేయండి

సుభాష్ నగర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): ఇంటర్ విద్యార్థులకు నవంబర్‌లో సిలబస్ పూర్తిచేసి ప్రాక్టికల్స్‌కు సిద్ధం చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలల్లో మరమ్మతుల కోసం ఇంటర్ విద్యా బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకొని సివిల్, ఎలక్ట్రికల్ ఫర్నీచర్ పనులు పూర్తిచేయాలన్నారు. ప్రయోగశాలలకు కేటాయించిన నిధులను వినియోగించుకొని ప్రాక్టికల్స్‌కు అవసరమైన మెటీరియల్ సమకూర్చుకోవాలన్నారు. ఇకపై అధ్యాపకులు హెచ్.ఆర్.ఎం.ఎస్. పోర్టల్ ద్వారానే సెలవుల కోసం అనుమతి పొందాలని, ప్రతి అధ్యాపకులు సిబ్బంది ఈపోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

సిరికొండ, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ధర్పల్లి సీఐ బిక్షపతి కోరారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిరికొండ, ధర్పల్లి మండలాల స్థాయి వాలీబాల్ క్రీడలను బుధవారం సిరికొండలో ఆయన ప్రారంభించారు. క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే శారీక దృఢత్వం పెరుగుతుందన్నారు. సిరికొండ ఎస్సై రామకృష్ణ, పాఠశాల కరస్పాండెంట్ హరీష్, క్రీడకారులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): దివ్యాంగ విద్యార్థుల నుంచి ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ అధికారి రసూల్‌బి తెలిపారు. 2025- 26 విద్యాసంవత్సరానికి గాను అర్హులైన 9, 10వ తరగతులు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు ప్రీమెట్రిక్, ఇంటర్, ఆపై చదువులు చదువుతున్న వారు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి




కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ ముత్యంరెడ్డి

వేల్పూర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే మొక్కజొన్న, వరి ధాన్యాన్ని విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని వేల్పూర్ ఏఎంసీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి అన్నారు. మండలంలోని పడిగెల గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. తహసీల్దార్ శ్రీకాంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కొట్టాల చిన్నారెడ్డి, వ్యవసాయాధికారి రాజు, స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వర్, డైరెక్టర్ రవిరెడ్డి, నర్సారెడ్డి, ఏఈవోలు సాయిరాం, సొసైటీ కార్యదర్శి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

● వేల్పూర్ మండలం రామన్నపేట్, మోతె, కోమన్‌పల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డితో కలిసి ఐకేపీ ఏపీఎం మాణిక్యం ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు భగవన్ దాస్, డీజేఆర్, సురేష్, రాజేశ్వర్, శోభన్, రాజేందర్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి, అక్టోబర్ 22, (ఆంధ్రజ్యోతి): ఇందల్వాయి మండలం వెంగల్‌పాడ్, తాటితండా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి బుధవారం ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, కిషన్, సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


రైతులు పశు వైద్యసిబ్బందికి సహకరించాలి



శిబిరాన్ని పరిశీలిస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారి రోహిత్‌రెడ్డి

వేల్పూర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): రైతులు పాడిపశువులకు తప్పకుండా టీకాలు వేయించాలని, అందుకు పశువైద్య సిబ్బందికి సహకరించాలని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి రోహిత్‌రెడ్డి సూచించారు. మండలంలోని సాహెబ్‌పేట్ గ్రామంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాలుగు నెలల పైబడిన గోజాతి, గేదె జాతి పశువులకు టీకాలు వేయించాలన్నారు. మండల పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది గంగాధర్, దయానంద్, పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

డొంకేశ్వర్, మాక్లూర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అందించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ నరేష్, ఆర్ఐ అశోక్ సింగ్, ఎంపీడీవో లింగం, ఎంఈఓ రామకృష్ణ, సొసైటీ చైర్మన్ భరత్ రెడ్డి, పాల్గొన్నారు.

● మాక్లూర్ మండలం గుంజిలి గ్రామంలో మాక్లూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాక్లూర్ సొసైటీ చైర్మన్ అశోక్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదుకునే పథకం.. అందనంత దూరం

NFBS Rs. 20000

- ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకంతో భరోసా
- యజమాని మరణిస్తే రూ.20వేలు
- మీసేవ ద్వారా దరఖాస్తులు
- అవగాహన లేక నామమాత్రంగా అర్జీలు
- అధికారులు అవగాహన కల్పించాలి

ఏర్గట్ల, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఒకింత సాయంగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజన పథకంను ప్రారంభించింది. అయితే ఈ పథకం ప్రారంభించి ఎనిమిదేళ్లు కావస్తున్నా బాధిత కుటుంబాలకు అవగాహన లేకపోవడంతో సాయం కోసం అర్జీలు పెట్టుకోలేకపోతున్నారు.

ఎవరికి ఉపయుక్తమంటే..

ఈ పథకం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబంలోని పెద్ద చనిపోతే సంబంధిత సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకుంటే రూ.20 వేల సహాయం అందుతుంది. కుటుంబంలోని వితం తు, అవివాహ కుమార్తెకు ఈ ప్రయోజనం అందుతుంది. కుటుంబ పెద్ద 18 నుంచి 60 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండి, సాధారణ, ప్రమాద వశాత్తు మృతి చెందితే, మృతిచెందిన రెండేళ్ల లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి.

దరఖాస్తు విధానం ఇలా..

ఈ పథకం దరకాస్తు చేసుకోవడానికి మృతి చెందిన వ్యక్తి సంబంధీకులు వారి కుల ధృవీకరణ పత్రం, ఆదాయం రూ.60 వేలకు మించకుండా ఉండాలి. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, నివాస ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా తీసుకెళ్లి స్థానిక మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకొని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి. అట్టి దరఖాస్తులను పై అధికారులకు పంపిస్తే పరిశీలన అనంతరం లబ్ధిదారుల ఖాతాలోకి రూ. 20 వేలు నేరుగా జమచేస్తారు. అధికారులు సైతం అవగాహన కల్పించాలి.

దరఖాస్తులు స్వీకరిస్తున్నాం

కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా ఇంటిపెద్ద మరణిస్తే వారికి ఆర్థికసాయంగా రూ.20 వేలు అందించి అండగా నిలుస్తోంది. బాధిత కుటుంబాల నుంచి ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం పైఅధికారులకు పంపిస్తున్నాం. బాధిత కుటుంబాలు సంబంధిత పత్రాలు సమర్పించి ఈ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి.

● మల్లయ్య, తహసీల్దార్ ఏర్గట్ల





రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

మద్నూర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. బుధవారం మద్నూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న శనగ విత్తనాల బస్తాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులను అన్నివిధాలా ఆదుకుంటూ వారి అవసరాలను తీరుస్తుందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే నమ్మకంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రత్యేకంగా సబ్సిడీ విత్తనాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, తహసీల్దార్ ముజీబ్, పార్టీ మండల అధ్యక్షుడు ధరాస్ సాయిలు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పరమేశ్ పటేల్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మాజీ ఎంపీటీసీ హనుమంతరావు దేశాయి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కొండ గంగాధర్, నాయకులు హనుమాండ్లు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

● డోంగ్లీ తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ఈ పథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ సాయిబాబా, కాంగ్రెస్ నాయకులు గజానంద్ దేశాయి, మాజీ సర్పంచ్ ఉమాకాంత్, మాజీ ఎంపీటీసీ దీన్ దయాల్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

బీర్కూర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఏఎస్ఐ అమృ అన్నారు. బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే తెలియని లింక్‌లు ఓపెన్ చేయొద్దని సూచించారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టుల పేరిట ఎవరికైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు.



బీర్కూర్‌లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై అమృ



నాగిరెడ్డిపేటలో సమావేశంలో మాట్లాడుతున్న పైడి ఎల్లారెడ్డి

రైతులకు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం

నాగిరెడ్డిపేట, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటించినా ఇప్పటి వరకు రైతులకు నష్టపరిహారం అందలేదన్నారు. జిల్లాలోనే నాగిరెడ్డిపేట మండలంలో అత్యధికంగా పంట నష్టం జరిగిందని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించి వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవీసింగ్, నాయకులు కిషన్, రాజు, సిద్ది రాములు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పైడి ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం ఆలయం వద్ద నిర్మించతలపెట్టిన మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజచేశారు. ఈ సందర్భంగా రూ.50 వేల సాయాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పద్మ శ్రీకాంత్‌కు అందజేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, ప్రతినిధులు గురుస్వామి చంద్రం, ఆకుల కిష్టయ్య, పప్పు వెంకటేశం, ప్యాలల రాములు, నవీన్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, బీజేపీ సీనియర్ నేతలు దేవేందర్, బాలకిషన్, నక్క గంగాధర్, రాజేశ్వర్, కాశీనాథ్, ప్రసాద్, అల్లం పండరి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా పాడ్యమి పూజలు

జుక్కల్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం రోజు దీపావళి పాడ్యమి పూజలను మహిళలు ఘనంగా నిర్వహించారు. పంట పొలాల నుంచి చిరుధాన్యాలు చేతికొచ్చే సమయంలో ఈ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం పిండి వంటలతో లక్ష్మీ దేవతకు నైవేద్యాలు పెట్టి పూజలు నిర్వహిస్తారు. పంటలు పుష్కలంగా పండాలని కోరుతూ రైతులు మొక్కులు చెల్లిస్తారు.

అయ్యప్ప స్వాములకు మెడికల్ కిట్లు



స్వాములకు మెడికల్ కిట్లను అందజేస్తున్న దృశ్యం

బీర్కూర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప స్వాములకు లయన్స్ క్లబ్ సభ్యులు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాములు బీర్కూర్ నుంచి శబరిమలై వరకు పాదయాత్ర చేపడుతున్న నేపథ్యంలో యాత్ర మధ్యలో స్వాములకు ఆరోగ్య సమస్యలు వస్తే ఈ కిట్లు ఉపయోగపడతాయని అన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బాన్సువాడటౌన్, అక్టోబరు 22,(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే పోచారం నివాసం వద్ద గురువారం ఉదయం 10 గంటలకు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైరన్ కాసుల బాల్‌రాజ్‌లు అందజేస్తారు. బాన్సువాడ పట్టణం, బాన్సువాడ రూరల్, బీర్కూర్, నసురుల్లాబాద్, వర్ని మండలాల లబ్దిదారులకు బాన్సువాడలో,మోస్రా మండల లబ్దిదారులకు తహసీల్దార్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేయనున్నారు.

పశువులకు టీకాలు వేయించాలి



పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

పిట్లం, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): పశువులకు విధిగా వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని పశు వైద్యాధికారి పి.సంతోష్ పేర్కొన్నారు. జాతీయ పశు ఆరోగ్యసంరక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పరద్‌పల్లి, గౌరారం, పిట్లం గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశామన్నారు. దాదాపు 189 ఆవులు, 280 గేదెలకు టీకాలు వేశామని చెప్పారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకురాలు సవిత, గోపాలమిత్ర అహ్మద్, శ్రావణ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు కోసం నమోదుచేసుకోవాలి

ఎల్లారెడ్డి, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి అన్నారు. బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు చూసుకోవాలని, ఏవైనా మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే మీసేవ సెంటర్లో గానీ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నర్సింలు, అబ్దుల్ రజాక్, ఏల్లు బాబు, ప్రవీణ్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్డీవో పార్థసింహారెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండే విధంగా చూసుకోవాలి అన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ చంద్రకాంత్, అధ్యాపకులు నాగనిక, గంగారెడ్డి, సిద్దు రాజు, కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో

అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషిచేయాలి

ఎల్లారెడ్డి, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణంలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఈ మేరకు పట్టణ కమిషనర్‌కు ఫోన్ చేసి ఆదేశించారు. ప్రత్యేకచొరవ తీసుకొని ఆలయ ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. చెట్లు నాటడానికి ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

గిరిజన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు

సుభాష్‌నగర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): గిరిజనులకు చెందిన అరు లైన నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పొందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణను రూపొందించినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగోరావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్హత, ఆసక్తి కలిగిన గిరిజన నిరుద్యోగులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత ప్రమాణాలు, ఇతర వివరాలు వెబ్సైట్లో పొందుపరిచారన్నారు. వివరాలకు నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.



నూతన అధ్యక్షుడు సాయిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఆలయ కమిటీ అధ్యక్షుడిగా సాయిరెడ్డి

బాన్సువాడటౌన్, అక్టోబరు 23, (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఆర్షపల్లి సాయిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం గురుస్వాములు బెజుగం శంకర్ బాధ్యతలను అప్పగించారు. నూతన అధ్యక్షుడు సాయిరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన గురుస్వాములకు, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అర్చకుడు పురుషోత్తం, చంద్రశేఖర శర్మ, గురుస్వాములు సాయిప్రసాద్, విఠల్‌రెడ్డి, రఘు, హన్మాండ్లు, లక్ష్మణ్, భాస్కర్ ఉన్నారు.

చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలి

ఎల్లారెడ్డి, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, డీఆర్‌సీసీలో సేంద్రియ ఎరువు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ కార్మికులను ఆదేశించారు. బుధవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన చెత్తశుద్ధి ఏది..? అనే కథనానికి కమిషనర్ స్పందించి డంపింగ్ యార్డు వద్దకు వెళ్లి పరిశీలించారు. డంపింగ్ యార్డుకు వెళ్లే రోడ్డుపై ఉన్న గుంతల్లో మట్టి వేయించి రోడ్డు బాగు చేయించారు. ప్రతి ఒక్క చెత్త బండి డంపింగ్ యార్డు వద్దకు తప్పకుండా తరలించాలన్నారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



డీఆర్‌సీసీని పరిశీలిస్తున్న కమిషనర్ మహేష్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పసుపు పంటల పరిశీలన

ఏర్గట్ల, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని దోంచంద గ్రామంలో పసుపు పంటలను బుధవారం బాల్కొండ డివిజనల్ ఉద్యానశాఖ అధికారి రుద్ర వినాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాలకు పసుపు పంట దెబ్బతిందని, దీని వల్ల పసుపులో దుంప కుళ్ళు, దుంప ఈగ అలాగే మర్రాకు తెగులు ఉధృతంగా ఉన్నట్లు గమనించామన్నారు. దుంప ఈగ నివారణకు ప్రొఫెనాఫస్ మందును లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలని, అలాగే మర్రాకు తెగలు నివారణకు ఎకరాకు 120 గ్రాములు ట్రిఫ్లిక్సోట్రోబిన్ ప్లస్ టెబుకోనజోల్ మందును పైపాటుగా పిచికారీ చేసుకోవాలని సూచించారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఎమ్మెల్యే అండ

సుభాష్‌నగర్, అక్టోబరు 22,(ఆంధ్రజ్యోతి): ఇటీవల హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బుధవారం పరామర్శించారు. బ్యాంక్ కాలనీలోని ఆయన ఇంటికి వెళ్లి ప్రమోద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. ప్రమోద్ పిల్లలు పదో తరగతి వరకు విద్యా ఖర్చులు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీజేపీ సీనియర్ నాయకులు లోక భూపతి రెడ్డి, పెద్దోళ్ల గంగారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, శివ, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

● కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని బుధవారం రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమోద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్, జావిద్ అక్రమ్,అలుక కిషన్ తదితరులు ఉన్నారు.

మాతృ మరణాలను తగ్గించండి

సుభాష్‌నగర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాతృ మరణాలపై బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఎంసీహెచ్ సూపర్వైజర్లు ప్రతి గర్భిణికి 12 వారాలలోపు 4 సార్లు వైద్యపరీక్షలు జరిగేలా చూడాలన్నారు. సాధారణ ప్రసవాలపై తగు జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రమాదకరమైన లక్షణాలున్న గర్భిణులను స్త్రీ వైద్య నిపుణులు ఉండే ఆసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు. ఏ ఒక్క మాతృమరణం జరగకుండా అన్ని విధాల కృషి చేయాలన్నారు. ఆసుపత్రి, సామాజిక స్థాయిల్లో ఆడిట్ నిర్వహించి మాతృ మరణాలను నమోదుచేయాలని సూచించారు.

కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు

ధర్పల్లి, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు అన్నారు. బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ సామాన్య ప్రజల హక్కులపై దాడి చేస్తుందని విమర్శించారు. దేశానికి ఆర్థిక వనరులను సమకూర్చే ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు చౌకగా అమ్ముతుందని ఆరోపించారు. కార్మికవర్గం అనేక పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చిందన్నారు. ఈ మహాసభలో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గడ్డం మోహన్, శ్రీనివాస్, సయ్యద్ జమీల్, శంకర్‌గౌడ్, మైనుద్దీన్, నూర్జహన్, నస్నేసాబ్, నవీన్, విజయ్, లక్ష్మి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నక్కల్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు

తాడ్వాయి, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్కల్ గ్రామానికి చెందిన ఆనంద్ రావు తల్లి మూడు రోజుల క్రితం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల బీజేపీ నాయకులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనంద్‌రావును ఓదార్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మర్రి రాంరెడ్డి, రవీందర్ రావు, లింగారావు, మర్రి బాపురెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకట్ రావు, రవీందర్ రెడ్డి, బాప్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

గ్రూప్-2 ఉద్యోగం సాధించిన యువతికి సన్మానం



మౌనికను సన్మానిస్తున్న దృశ్యం

దోమకొండ, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): బీబీపేట గ్రామానికి చెందిన కుర్ల మౌనిక గ్రూప్-2 ఉద్యోగం సాధించి రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్‌గా నియామక ఉత్తర్వులను అందుకుంది. ఈ మేరకు బుధవారం గ్రామస్థులు ఆమెను సన్మానించారు. ప్రస్తుతం ఎస్‌జీటీ ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-2లో ఉద్యోగం సాధించడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వర్సిటీ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, దేవరాజు, పోసు శివ, అముదాల నరేందర్, రాజు, సతీష్, చారి తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై ధాన్యం.. ప్రయాణానికి ఇబ్బంది



నల్లమడుగు-లింగంపేట రహదారిపై ఆరబోసిన ధాన్యం

లింగంపేట, అక్టోబర్ 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లమడుగు గ్రామం నుంచి లింగంపేటకు వచ్చే రహదారిపై దారి పొడవునా రైతులు ధాన్యం ఆరబోశారు. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై ధాన్యం ఆరబోయడంతో రాత్రివేళల్లో ద్విచక్రవాహన దారులు ప్రమాదానికి గురవుతున్నారని వాహనదారులు చెబుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుపై ఆరబోసిన ధాన్యాన్ని మరోచోటకు తరలించేలా చూడాలన్నారు. వాహన దారుల ఇబ్బందులను పరిష్కరించాలని నల్లమడుగు గ్రామస్థులు కోరుతున్నారు.

జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలు షురూ



దోమకొండలో ఆర్చరీ క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్సై

దోమకొండ, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలను బుధవారం దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎస్సై స్రవంతి హాజరై మాట్లాడారు. క్రీడాకారులు గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తీగల తిర్మల్‌గౌడ్, ప్రతాప్, బాబ్జీ, పీఈటీలు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు మాచాపూర్ దర్గా ముస్తాబు

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని మాచాపూర్(పెద్దారెడ్డి) గ్రామంలోని హజ్రత్ గౌసే ఆజాం దస్తగీర్(రజీ) దర్గా వద్ద గురువారం ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామ ఉరుసు కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆధ్యాత్మిక వైభవంగా కార్యక్రమలను నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక ఆకరషణగా కావ్వాలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముస్లిం బంధువులతో పాటుగా అన్నిమతాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆలయాల అభివృద్ధికి ముందుంటా

(5వ పేజీ తరువాయి)

తక్షణమే రూ.5లక్షలను ఎంపీ నిధుల నుంచి మంజూరు చేస్తున్నట్లు ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో తాను పాలు పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, తన ఎంపీ నిధుల నుంచి రానున్న రోజుల్లో మరిన్ని నిధులు అందిస్తానని అన్నారు. అనంతరం నూతన పాలకవర్గం సభ్యులతో ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు నూతన చైర్మన్ లింబాద్రి, వైస్ చైర్మన్ దయాకర్‌రెడ్డి, సభ్యులు ప్రభుత్వ సలహాదారు, ఎంపీని ఘనంగా సన్మానించి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. హైకోర్టు సీనియర్ అడ్వకేట్ రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాత రాజు, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, సదాశివ మహంత్, విండో చైర్మన్ భూమయ్య, ఎంపీడీవో రాజ కిరణ్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ రోజా, ఆలయ ఈవో శ్రీధర్, ఆలయ అర్చకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీఏ చెక్‌పోస్టుల ఎత్తివేత

(5వ పేజీ తరువాయి)

విరుద్ధంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఏసీబీ తనిఖీల్లో వెల్లడైంది. జిల్లాలో సలాబాత్‌పూర్, జంగంపల్లి ఆర్టీఏ చెక్‌పోస్టుల ఇటీవల కాలంలో ఏసీబీ అధికారులు మూడు సార్లు దాడులు చేశారు. ఆ సమయంలో చెక్‌పోస్టుల వద్ద కొందరు ప్రైవేటు వ్యక్తులతో వచ్చిపోయే వాహనాల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు గురించారు. అంతే కాకుండా ఆర్టీఏ చెక్‌పోస్టుల్లో సిబ్బంది వద్ద లెక్కల్లో లేని వేల రూపాయలు ఏసీబీ అధికారులు గుర్తించిన సంఘటనలు ఉన్నాయి. దీంతో ఏసీబీ అధికారులు చెక్‌పోస్టుల అక్రమ వసూళ్లపై ప్రభుత్వానికి నివేదించారు. ఈ అక్రమ వసూళ్ల కారణంగానే చెక్‌పోస్టులను మూసివేసినట్లు తెలుస్తోంది.

ఆన్‌లైన్‌లోనే సేవలు

ఆర్టీఏ చెక్‌పోస్టుల ద్వారా అందిస్తున్న సేవలను ఇకపై ఆన్‌లైన్‌లోనే అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో చెక్‌పోస్టుల వద్ద అవినీతిని అడ్డుకోవడంతో పాటు వాహనదారులకు మేలు జరుగుతోంది. అంతర్రాష్ట్ర రవాణా రాకపోకలకు సంబంధించిన అనుమతులు ఆన్‌లైన్‌లో పొందాలని ఆర్టీఏ అధికారులు పేర్కొంటున్నారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రభుత్వం రూపొందించిందన్నారు. ఆన్‌లైన్ సేవల కోసం వాహనదారులకు అవగాహన కల్పించేలా చూడాలని ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులను ఆదేశించింది.

ఆర్టీఏ కార్యాలయంలో రిపోర్టు

ఆర్టీఏ చెక్‌పోస్టులను ప్రభుత్వం మూసివేసింది. బుధవారం సాయంత్రంలోగా చెక్‌పోస్టులకు తాళం వేసి అందులోని సిబ్బంది. అధికారులు ఆర్టీఏ కార్యాలయంలో రిపోర్టు చేయాలని రాష్ట్ర రవాణ శాఖ కమిషనర్ ఆదేశించారు. దీంతో సలాబాత్‌పూర్, జంగంపల్లి చెక్‌పోస్టులు మూసివేసి, తాళాలు వేశారు. ఏఎంవీఐ, సిబ్బంది కామారెడ్డిలో ఆర్టీఏ కార్యాలయంలో రిపోర్టు చేశారు. చెక్‌పోస్టులోని సామగ్రిని కార్యాలయంలో అప్పగించనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 2 చెక్‌పోస్టులను మూసివేశామని వాహనదారులు గమనించాలని జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

జమకాని గ్యాస్ సబ్సిడీ

(5వ పేజీ తరువాయి)

ఇండియన్, భారత్ గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటి ద్వారా 3,35,140 గ్యాస్ కనెక్షన్లు ప్రతీనెల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతుంది. వీటిలో డబుల్ సిలిండర్, సింగిల్ సిలిండర్ల కనెక్షన్లు ఉండగా, దీపం పథకం కింద 60,658 కనెక్షన్లు, కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కింద 39,233 కనెక్షన్లు, సీఎస్ఆర్ పథకం కింద 30,867 కనెక్షన్‌లు ఉన్నాయి. మొత్తం కనెక్షన్లకు ప్రతీనెల సిలిండర్లు పంపిణీ జరుగుతుంది. ప్రస్తుతం గృహ సిలిండర్ ధర రూ.877లు ఉంది. ఈ మొత్తం వినియోగదారులు ముందుగా చెల్లించి గ్యాస్ తీసుకుంటే ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం రూ.330, కేంద్ర ప్రభుత్వం రూ.46.90 సబ్సిడీని వినియోగదారుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేసుకుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రూ.46.90 మాత్రమే జమ అవుతుందని వినియోగదారులు తెలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూ.330 రావడం లేదు. ఈ విషయంపై గ్యాస్ ఏజెన్సీల వారు సబ్సిడీ జమ విషయాలు తమకు తెలియవని, యదావిధిగా వారి బ్యాంకుల్లో జమ అవుతాయని తెలుపుతున్నారు. సివిల్ సప్లయ్ అధికారులను అడిగితే కూడా ఆ వివరాలు తమకేమి తెలియవని చెబుతున్నారు. అసలు విషయం ఆరా తీస్తే ఎన్నికల తరువాత ప్రభుత్వం సబ్సిడీ నిధులు రావడం లేదని తెలుస్తోంది. తొలి విడతలో వచ్చిన డబ్బుల వరకు వినియోగదారుల బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఆ తరువాత నిధులు ఆగినట్లు సమాచారం. దీంతో చాలా మంది గ్యాస్ పథకం సబ్సిడీకి నోచుకోవడం లేదు. ప్రభుత్వం వెంటనే అందజేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

హత్యకేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్



హత్యకేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

కామారెడ్డిటౌన్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): హత్యకేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు బాన్సువాడ డీఎస్పీ విఠల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బిచ్కుంద మండలం ఎల్లారం తండాకు చెందిన సునీత ఈ నెల 20న అనుమానస్పదస్థితిలో మృతిచెందిందని, బిచ్కుంద పోలీసుస్టేషన్‌లో మృతురాలి తండ్రి రాథోడ్ కాంతిరాం ఫిర్యాదుచేశాడన్నారు. ఈ మేరకు కేసు నమోదుచేసుకుని విచారణ ప్రారంభించగా సునీతను ఆమె భర్త చావాన్ ప్రహ్లద్, అతని రెండో భార్య రాహంబాయిలు కలిసి హత్యచేసినట్లు గుర్తించామన్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కుంచెల్లి తండాకు చెందిన కాంతిరాం నాలుగో కుమార్తె అయిన సునీత చౌహాన్‌ను 18 ఏళ్ల క్రితం ప్రహ్లాద్‌కు ఇచ్చి వివాహం చేశారు. వారికి సంతానం కలగకపోవడంతో నీర్షతండాకు చెందిన రాహంబాయిని రెండోభార్యగా ప్రహ్లాద్ పెళ్లి చేసుకున్నాడు. రాహంబాయికి ముగ్గురు సంతానం కలిగారు. కాగా కొంతకాలంగా సునీత, ప్రహ్లాద్, రాహంబాయిల మధ్య గొడవలు జరిగాయి. ఈ క్రమంలో 15 రోజుల క్రితం సునీత తన పుట్టింటికి వెళ్లింది. దీపావళి తర్వాత పెద్దల సమక్షంలో మాట్లాడి పరిష్కారం చూపుతానని ఆమె తండ్రి కాంతిరాం నచ్చచెప్పి భర్త వద్దకు పంపాడు. దీంతో తన భార్య సునీత మద్యానికి బానిసై తిరుగుతుందని, ఆమెను చంపివేయాలని ప్రహ్లాద్ రాహంబాయితో కలిసి పథకం వేశారని తెలిపారు. ఈనెల 20న ప్రహ్లాద్ సునీత ఛాతిపై కూర్చోని చేతులు గట్టిగా పట్టుకుని ఇంట్లో ఉన్న పురుగులమందును ఆమె నోట్లో పోశాడు. రాహంబాయి సునీత ముఖం మీద దిండుపెట్టి ఊపిరిఆడకుండా చేసింది. తర్వాత ఎవరికీ అనుమానం రాకుండా పురుగుల మందు తాగి చనిపోయిందని నమ్మించడానికి ప్రయత్నం చేశారని తెలిపారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదుచేసుకుని విచారణ జరపగా హత్యచేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. బిచ్కుంద సీఐ రవికుమార్, ఎస్ఐ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి

(5వ పేజీ తరువాయి)

గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు అధికారులు ఇంటికి కావలసిన ఇసుక, మొరం, ఇటుకలకు ఎలాంటి కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నందివాడ గ్రామంలో మొత్తం 24 ఇళ్లు మంజూరు కాగా వాటిలో 13 మార్కౌట్ ఇచ్చామని అధికారులు తెలిపారు. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించే బాధ్యత అధికారులదే అని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఒకవేళ ఇల్లు కట్టుకుంటే క్యాన్సల్ అయితే మళ్లీ తిరిగి రాదని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అధికారులు ఏ మాత్రం అలసత్వం వహించినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇందులో పీడీ విజయపాల్ రెడ్డి, డీఈ సుభాష్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో సబితా రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సమస్యలకు పరిష్కారం

(5వ పేజీ తరువాయి)

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. డ్వాక్రా సంఘం మహిళలతో ఆమె మాట్లాడారు. అనంతరం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కొనుగోళ్లు ఎలా చేపడుతున్నారు? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం సరిగ్గా నిర్ధారించి కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. గన్నీ బ్యాగులు, ట్రాన్స్‌పోర్టు, రైస్‌మిల్లర్ల సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. ఇదిలా ఉండగా కొందరు రైతులు ఆమెతో మాట్లాడుతూ వరి ధాన్యానికి బోనస్ ఇస్తానని అన్నారు, ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ధాన్యం తేమ తీసే విధానాన్ని, కొనుగోళ్ల తీరును ఆమె పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. రైతులకు అడ్డంకులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తామని ఆమె రైతులకు హామీ నిచ్చారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ విక్టర్, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీసీవో రామ్మోహన్, డీఆర్‌డీవో పీడీ సురేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి, డీఎంవో రమ్య, డీఎం శ్రీకాంత్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీపీఎం సాయిలు, ఐకేపీ ఏపీఎం శిరీషా, డ్వాక్రా మహిళలు, రైతులు తదితరులు ఉన్నారు.



తాడ్కోల్‌లో ఇంటి నిర్మాణానికి భూమి పూజలు చేస్తున్న కాసుల బాల్‌రాజు

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

బాన్సువాడ రూరల్, మహమ్మద్‌నగర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టి లబ్ధి పొందాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజు అన్నారు. బుధవారం బాన్సువాడ మండలం తాడ్కోల్‌లో ఇళ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవారికి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఇళ్ల లబ్ధిదారులకు సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఇంటి నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగారాం, సూపరింటెండెట్ ముజాహిద్, కార్యదర్శి ప్రశాంతి పాల్గొన్నారు.

● మహమ్మద్‌నగర్ మండలం గిర్ని తాండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో వెంకట సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని, బిల్లులను త్వరత్వరగా లబ్ధిదారుల ఖాతాల్లో వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు సంతోష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల సంక్షేమానికి కృషి

సదాశివనగర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): చెరుకు రైతుల సంక్షేమం కోసం గాయత్రి షుగర్స్ యాజమాన్యం అనునిత్యం కృషిచేస్తుందని ప్రెసిడెంట్ శంకర్‌రావు, వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావు అన్నారు. గాయత్రి ఏరోసిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆమోదం పొందిన నూతన సాంకేతికతతో గల డ్రోన్ స్ప్రేయర్‌ను మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ పరిధిలో గల చెరుకు రైతుల అభివృద్ధి కోసం రాయితీ పథకాలను ప్రవేశపెట్టామన్నారు. మొదటగా రూ.7.5లక్షలతో డ్రోన్ స్ప్రేయర్ అందిస్తున్నామన్నారు. స్ప్రేయర్ కొనుగోలు చేసిన రైతుకు ఓ బ్యాటరీ సెట్ చార్జర్‌తో పాటుగా పైలట్‌కు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 500 డ్రోన్లు అవసరం కాగా 25 డ్రోన్లకు గాయత్రి హిరోసిస్టం ప్రైవేటు లిమిటెడ్ ద్వారా అమ్మకాలకు ప్రణాళికలు పూర్తిచేశామన్నారు. గతేడాది సుమారు 400ఎకరాల్లో డ్రోన్ స్ప్రేయర్ల వాడకం జరిగిందన్నారు. ఈ అవకాశం ఏప్రిల్ 2026వరకు కొనసాగుతుందన్నారు. చెరుకు నాటిన రైతులకు రూ.9437లు విలువ చేసే చెరుకు విత్తనం 2.50టన్నులు ఉచితంగా అందజేస్తుందన్నారు. ఫైనాన్స్ మేనేజర్ మాలకొండయ్య, మార్కెటింగ్ మేనేజర్ రాజేందర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



డ్రోన్ స్ప్రేయర్‌పై అవగాహన కల్పిస్తున్న గాయత్రి షుగర్స్ సిబ్బంది

సంక్షిప్త సమాచారం

ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలు

రాజంపేట, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలం శేర్‌శంకర్‌తండాలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రమేష్‌నాయక్ అందించారు. గ్రామాల్లో నిరుపేదలు ఇల్లు లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతిఒక్క పేదవాడికి ఇల్లు మంజూరుచేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ గ్రామపంచాయతీ కార్యదర్శి బాగ్యలక్ష్మీ, కార్యకర్తలు శంకర్ నాయక్, బలరాం, గణేష్, ఐహెచ్‌పీఎస్ కార్యదర్శి బద్రి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

● దోమకొండ, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్థికంగా ఇబ్బంది ఉంటే ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌ల ద్వారా లోన్ ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

● రామారెడ్డి, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా నిర్మించాలని రామారెడ్డి ఎంపీడీవో నగేష్ గుప్తా పేర్కొన్నారు. మండలం లోని కన్నాపూర్ తండాలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. మార్కవుట్ ఇవ్వని వారి ఇంటికి వెళ్లి సలహాలు, సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.

షెడ్ నిర్మాణానికి ప్లాన్ అందజేత

దోమకొండ, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): బీబీపేటలో రజక సంఘం ఫంక్షన్ షెడ్ నిర్మాణానికి సంబంధించిన ఇంజినీర్ ప్లాన్‌ను సంఘ మండలాధ్యక్షుడు ప్రవీణ్ బుధవారం కామారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జి కుంట లక్ష్మారెడ్డికి అందజేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తన సొంత నిధులతో రెండవ విడత కుల సంఘాల ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పదేళ్లలో లేని అభివృద్ధి ఒక్క ఏడాదిలో..

లింగంపేట, అక్టోబర్ 22, (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పదేళ్లలో జరగని అభివృద్ధి ఎమ్మెల్యే మదన్‌మోహన్ కేవలం ఒక్క ఏడాదిలో చేశారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నారాగౌడ్ అన్నారు. బుధవారం పాములవాగు వంతెన వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గత ఎమ్మెల్యే జాజాల సురేందర్ తన స్వగ్రామం నల్లమడుగులో కనీసం మురికి కాలువలు కూడా నిర్మించలేదని విమర్శించారు. రాష్ట్రమైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్, అబ్దుల్ వాహబ్, నగేష్, ప్రసాద్‌గౌడ్, రాజు, సుదర్శన్‌గౌడ్, బైరయ్య, రామకృష్ణగౌడ్, సతీష్, ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

భిక్కనూరు, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంతంపల్లి విండో కార్యాలయం ఆవరణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. క్లస్టర్ అధికారి రమేష్, ఏఈవో లిఖిత్ రెడ్డి, విండో కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా కొమురం భీం జయంతి

బాన్సువాడ రూరల్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): హన్మాజీపేట్‌లో కొమురం భీం జయంతిని నాయక్‌పోడు సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయన విగ్రహానికి ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

హత్య కేసు నిందితుల రిమాండ్

(5వ పేజీ తరువాయి)

ఆంజనేయులు, నరేష్‌లు దర్శనం చేసుకునేందుకు వెళ్లి ఆ తర్వాత గాంధారిలో మద్యం కొనుగోలు చేశారు. చద్మల్ రోడ్డు పక్కన గల చిన్నకాలువ వద్ద నరేష్‌కు మద్యం తాగించి కాలువలోకి తోయడంతో తలకు గాయమై స్పృహ కోల్పోయాడు. వెంటనే ఆంజనేయులు రెండు, మూడు సార్లు చేతులు, కాళ్లతో నరేష్ ఛాతిపై దాడి చేయడంతో మృతి చెందాడు. మృతదేహాన్ని ఎవరు గుర్తుపట్టకుండా ఉండేందుకు గాంధారి దగ్గరలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ తీసుకుని వచ్చి దహనం చేసి అక్కడి నుంచి బైక్‌పై పరారైనట్లు తెలిపారు. నవనీత, ఆంజనేయులును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని వారి వద్ద నుంచి ఒక బైక్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు ఛేదించిన సదాశివనగర్ సీఐ సంతోష్, ఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్‌లు సంజయ్‌కుమార్, రవికుమార్, సాయిబాబా, ప్రసాద్, హోం గార్డులను అభినందిస్తున్నట్లు తెలిపారు. క్లూఇచ్చిన బసి గంగాసింగ్‌కు, పోలీసు సిబ్బందికి రివార్డులు అందించారు.

వృద్ధురాలి హత్య.. ఆభరణాల చోరీ కేసులో నిందితుడి అరెస్టు

నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండాకు చెందిన గుగులోత్ రాధి బాయి అనే వృద్ధురాలి హత్య, ఆభరణాల చోరీ కేసులో మెగావత్ సవాయి సింగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. రాధిబాయి కుమారుడు గుగులోత్ లాల్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. రాధిబాయి పెద్దకుమారుడు బొప్పనపల్లిలో ఉండగా ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. చిన్నకొడుకు భార్యపిల్లలతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. కూతుళ్లకు వివాహం కాగా వారు సైతం అత్తగారింటి వద్ద ఉంటున్నారు. దీంతో రాధి బాయి ఒక్కతే అంకోల్‌తండాలో నివాసం ఉంటుంది. రాధిబాయి ఇంటి ముందు ఉండే మెగావత్ సవాయి సింగ్ పేకాట ఆడుతూ, తాగుడుకు బానిసై చిన్నచిన్న దొంగతనాలు చేస్తు ఉండేవాడు. గతంలో బాన్సువాడలో దొంగతనానికి పాల్పడడంతో నిందితుడిపై నస్రుల్లాబాద్‌లో సస్పెక్ట్ షీట్ ఉందని తెలిపారు. ఈనెల 20న దీపావళి సందర్భంగా రాధిబాయి రాత్రి 7.30కు ఇంట్లో పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని ఇంట్లో ఉండగా సవాయిసింగ్ పేకాట ఆడేందుకు డబ్బులు అవసరం కావడంతో రాధిబాయి ఇంట్లో ఒక్కతే ఉంటుంది కదా ఆమె వద్ద ఉన్న ఆభరణాలు దొంగలించేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో రాధి బాయి ఆశీర్వాదం తీసుకోవడానికి వెళ్లి మాటలు కలిపి ఇంట్లో ఉన్న గొడ్డలి కామ కట్టెతో ఆమెపై దాడిచేసి తలపై బలంగా కొట్టడంతో పాటు రెండు కళ్ల కణతలపై కొట్టి ఆమెపై కూర్చోని తలను నేలకు వేసి బాధి గొంతు నులిమి హత్య చేశాడని తెలిపారు. హత్య అనంతరం ఆమె చేతులకు గల రెండు వెండి కడియాలు దొంగిలించుకుని పారిపోయేందుకు ప్రయత్నించగా ఇంటిపక్కనే ఉన్న లక్ష్మీబాయి అడ్డుపడిందని దీంతో ఆమెను తన్ని అక్కడి నుంచి పారిపోయాడని తెలిపారు. బుధవారం ఆభరణాలను అమ్మేందుకు బాన్సువాడలోని బంగారు దుకాణాల వైపు వెళ్తుండగా పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు. నిందితుడి వద్ద 30 తులాల రెండు వెండి కట్ట కడియాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

574 మంది అరెస్టు

జిల్లాలోని ఆయా పోలీసుస్టేషన్‌ల పరిధిలో పేకాట ఆడుతున్న 574 మందిని అరెస్ట్ చేశామని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. మొత్తం 98 కేసులు నమోదు కాగా రూ.11లక్షల 85వేల 950 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 357 సెల్‌ఫోన్‌లు, 55 బైక్‌లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పేకాట వంటి కార్యకలాపాలను ఉక్కు పాదంతో అణిచివేస్తామని తెలిపారు.

పేకాట స్థావరాలపై దాడులు

బాన్సువాడ రూరల్, మహమ్మద్ నగర్, అక్టోబరు 22, (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేశాయిపేట్, సోమేశ్వర్, బాన్సువాడ, తదితర గ్రామాల్లో పక్కాసమాచారం మేరకు పేకాట స్థావరాలపై మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. 14 మందిని పట్టుకొని వారి వద్ద రూ.47,610 నగదు, 10 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీధర్ తెలిపారు.

● ఉమ్మడి నిజాంసాగర్ మండలంలోని పలు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 21మంది పేకాట రాయుళ్లను పట్టుకుని వారి వద్ద నుంచి రూ.58,030ల నగదు, 18సెల్‌ఫోన్లు, 3బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. ఎవరైనా పేకాట ఆడినట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

● రామారెడ్డిలో ఐదుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద రూ. 5,500 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ భువనేశ్వర్ రావు తెలిపారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం మేరకు దాడి చేసి ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశామన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- కానిస్టేబుల్
ప్రియ 35- కాంతార
దర్శన్- మిరాయి

బాన్సువాడ

మహేశ్వరి	డ్యూడ్
వెంకటేశ్వర	కె- ర్యాంప్

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230